www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 14 | సంచిక : 32 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 25,శనివారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3


Volume : 14 | Issue : 32 | Rangareddy | Editor : Yela Purushotham | 25,Saturday,April,2026 | Pages : 4+ | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# అక్రమ నిర్మాణాల అడ్డాగా ఎల్లంపేట్ మున్సిపాలిటీ



ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలో అనుమతులు లేని అరుణ గోడౌన్ నిర్మాణం




బఫర్ జోన్‌లో పరిధిలో ఉన్న అరుణ గోడౌన్ నిర్మాణం

## నోటీసులకే పరిమితమైన చర్యలు

ఈ విషయంపై ఎల్లంపేట్ మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ స్పందిస్తూ, సర్వే నెంబర్లు 70, 71లలో అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలకు నోటీసులు జారీ చేశామని, పనులు నిలిపివేయాలని ఆదేశించామని తెలిపారు. అయితే స్థానికులు పనులు కొనసాగుతున్నాయని ప్రశ్నించగా, రాత్రి సమయంలో రహస్యంగా పనులు జరుగుతున్నాయని సమాధానం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులే ఇలా స్పందిస్తే మున్సిపాలిటీ భవిష్యత్తు ఏమవుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



స్వామి నాయక్, ఎల్లంపేట పురపాలక సంఘం కమిషనర్

## అరుణ గోదాం పేరుతో కొనసాగుతున్న నిర్మాణాలు..
## నిత్యం వార్త కథనాలు వచ్చినా అధికారుల మౌనం ఎందుకు...?
## కళ్ల ముందే బహుళ అంతస్తులు.. స్పందన లేని అధికారులు

మేడ్చల్, ఏప్రిల్ ,24 (నగరనిజం):సామాన్యుడు రేకుల షెడ్డు వేసుకుంటే వెంటనే స్పందించే టౌన్ ప్లానింగ్ అధికారులు, బడాబాబులు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తుంటే మాత్రం కళ్లు మూసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 44వ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఎల్లంపేట్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

**● అరుణ గోదాం పేరుతో అనుమతుల్లేకే భారీ నిర్మాణాలు**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్లు 70, 71లలో సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో “అరుణ గోదాం” పేరుతో భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతోంది. ఎల్లంపేట్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుంచే ఎలాంటి అనుమతులు లేకుండా ఈ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు సమాచారం. అప్పట్లో పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకున్నట్లు చూపించినా, మున్సిపాలిటీగా మారిన తర్వాత కూడా పరిస్థితి మారలేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ నిర్మాణం సుమారు 50 శాతం మేర పూర్తయినా టౌన్ ప్లానింగ్ విభాగం స్పందించకపోవడం గమనార్హం.

**● నిబంధనలు గాలికి వదిలేసిన వైనం**

నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు నోటీసులు జారీ చేసి, రాత్రిళ్లు పనులు కొనసాగేందుకు అనుమతిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల బదిలీలను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు నిర్మాణాలను వేగవంతం చేస్తున్నారని, ఒత్తిళ్ల కారణంగా చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**● పత్రికల కథనాలపై కూడా స్పందన లేనే లేదు**

పలు పత్రికల్లో నిత్యం ఈ అక్రమ నిర్మాణాలపై కథనాలు వెలువడుతున్నా సంబంధిత అధికారుల్లో ఎలాంటి చలనం కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రజల సమస్యలు, మీడియా హెచ్చరికలు ఉన్నప్పటికీ స్పందించకపోవడం వెనుక కారణాలేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**● ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న ప్రజలు**

ఇప్పటికైనా హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.







గతంలో అక్రమాల నిర్మాణాలపై ప్రచురించిన నగరనిజం తెలుగు దిన పత్రికలో

నగరనిజం
25 శనివారం,ఏప్రిల్,2026

# ఖమ్మంలో పలువురికి ఎంపీ రవిచంద్ర పరామర్శ



ఖమ్మం:(నగర నిజం బ్యూరో)ఏప్రిల్, 24:ఇటీవల కాలంలో ఖమ్మం నగరంలో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పరామర్శించారు. దంసలాపురం లోని అగ్రహారంలో నివాసం ఉండే ఆళ్ల వెంకటరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనయులు శేష వర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి, అల్లుళ్లు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, సత్య వర్ధన్ రెడ్డిలను ఓదార్చి, సానుభూతి తెలిపారు. అనంతరం శ్రీరామ్ హిల్స్ లో నివాసముండే కమర్తపు బతుకమ్మ కొద్ది రోజుల క్రితం చనిపోగా ఆమె తనయులు కమర్తపు మురళి, రవిందర్, కుటుంబ సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ కూరపాటి ప్రదీప్ లను ఓదార్చి, సానుభూతి తెలిపారు. అనంతరం మధిరలో నివాసముండే తన సమీప బంధువు ఆది వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయ్) ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి అంజలి ఘటించారు. అనంతరం ఆయన కుమారులు, కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమాల్లో ఎంపీ రవిచంద్ర వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేటర్లు సాగర్, గుణ చరిత్, మహేష్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం, ఏఈఎస్ వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో ఎక్సైంజి దాడులు





ఖమ్మం: (నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 24, నేలకొండపల్లి మండలం కోనాయగూడెం సమీపంలోని తండా ప్రాంతంలో నల్లబెల్లం అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు నెలకొండపల్లి సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నెలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్‌గిరి తండా, కోనాయగూడెం ప్రాంతాల్లో ఐడీ మరియు బెల్లం నిల్వలపై తనిఖీలు చేపట్టారు.ఈ దాడుల్లో ఒక నల్లబెల్లం కేసును గుర్తించి, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కోనాయగూడెం గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి శ్రీనివాస్ తన ఇంట్లో అక్రమంగా నల్లబెల్లాన్ని తయారు చేసి గుడుంబా తయారీదారులకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి, 1.944 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ దాడుల్లో ఏఈఎస్ వేణుగోపాల్ రెడ్డి, డిటిఎఫ్ సీఐ కరుణశ్రీ, నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ సీఐ రమేష్, ఎస్సై లతతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.అక్రమ మద్యం తయారీకి సహకరించే వారిపై, నల్లబెల్లం నిల్వలు, రవాణా మరియు విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# బీజేపీలో చేరిన రాఘవ్ చడ్డా?



న్యూ డిల్లి, 24 ఏప్రిల్ (నగర నిజం) : జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చడ్డా బీజేపీలో చేరారు. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎంపీలు సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ కూడా ఆ పార్టీలో చేరినట్లు సమాచారం.ఇటీవల పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి చడ్డాను ఆమ్ ఆద్మీ పార్టీ తొలగించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చడ్డా మాట్లాడుతూ తమకు ఎంపీలు హర్భజన్ సింగ్, స్వాతి మాలీవాల్, రాజిందర్ గుప్తా, విక్రమ్ సాహ్నీ మద్దతు ఇస్తున్నారని తెలిపారు.ఇదిలా ఉండగా రాఘవ్ చడ్డా బీజేపీలో చేరడం కేంద్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఆయనకు కేంద్ర మంత్రి పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలోనే ఆయన కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశముందని వార్తలు వినిపిస్తున్నాయి.ఈ పరిణామంపై అధికారిక ప్రకటన కోసంరాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి

# కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్**





మహేశ్వరం ఎప్రిల్ 24, (నగరనిజం) :ఆర్టీసీ కార్మికులు కోరుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని మహేశ్వరం అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. మహేశ్వరం ఆర్టీసీ బస్ డిపో సమీపంలో ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆర్టీసీ కార్మికులతో కలిసి ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజా రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులు కోరిన న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు టి యదేశ్, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి, అనంతయ్య, గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, పోతుర్ల సుదర్శన్ యాదవ్. మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, మోర్చా అధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించండి

**జనగణనపై ఆర్‌జీఐ కీలక ఆదేశాలు**

**గృహ గణనలో సైనిక స్థావరాల వంటి ప్రత్యేక ప్రాంతాలను చేర్చకూడదు**



న్యూ డిల్లి ఏప్రిల్24; జనగణనపై భారత రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీఐ) కీలక ఆదేశాలు జారీ చేశారు. స్వేచ్ఛాయుత జనగణన నిర్వహణకు ఆటంకం కలిగించేలా బెదిరింపులు లేదా భయపెట్టే చర్యలకు గురయ్యే అవకాశం ఉన్న సమస్యాత్మక గ్రామాలు, నివాస ప్రాంతాలు, వర్గాలను గుర్తించాలని జిల్లా మేజిస్ట్రేట్లు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న గృహ గణనలో సైనిక స్థావరాల వంటి ప్రత్యేక ప్రాంతాలను చేర్చకూడదని కూడా ఆర్‌జీఐ సూచించారు. జనగణన కోసం పాన్-ఇండియా హెల్ప్‌లైన్ నంబర్ 1855 కూడా ప్రారంభించినట్లు గుర్తు చేశారు. దీంతో పాటు జనగణనకు సంబంధించి పలు కీలక సూచనలు చేస్తూ భారత రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ నారాయణ్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు."స్వేచ్ఛాయుత జనగణన నిర్వహణకు ఏదైనా బెదిరింపు, భయపెట్టే చర్య లేదా ఆటంకానికి గురయ్యే అవకాశం ఉన్న గ్రామాలు/చిన్న గ్రామాలు/నివాస ప్రాంతాలు, వర్గాలను గుర్తించాలి. ఇందుకోసం రెవెన్యూ గ్రామాల వారీగా కసరత్తు నిర్వహించాలి. అధికారులు తమ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి స్థానిక గ్రామ అధికారులు, పట్వారీలు, లేఖ్‌పాల్‌లు, తలట్టిలు, గ్రామ పరిపాలనా అధికారులను సంప్రదించి ఈ ప్రక్రియ చేపట్టాలి. ఈ జాబితాను ఖరారు చేసే ముందు స్థానిక పోలీసు అధికారులు , బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు వంటి పౌర అధికారులను కూడా సంప్రదించాలి. ఇంకా బెదిరింపు లేదా భయపెట్టే చర్యలు, నేరాలకు నాయకత్వం వహించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించాలి. ఈ ప్రక్రియ చేసేటప్పుడు గత ఘటనలు, ప్రస్తుత అనుమానాలు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. ప్రధాన జనగణన అధికారి (రాజా) అటువంటి సమాచారాన్ని క్రోడీకరించి, వరుసగా మొత్తం జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాల మ్యాపింగ్‌ను ఖరారు చేయాలి."

# రవీంద్రభారతిలో వనపర్తి రావూస్ జూనియర్ కళాశాలకు రాష్ట్రస్థాయి ఉత్తమ విద్యాసంస్థ అవార్డు

## రావుస్ కాలేజీ ప్రిన్సిపాల్ రామ్ కుమార్








వనపర్తి, జిల్లా నగర నిజం ఏప్రిల్, 24 : (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు )వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన రావూస్ జూనియర్ కళాశాలకు ప్రతిష్టాత్మకమైన రాష్ట్రస్థాయి ఉత్తమ విద్యాసంస్థ కు అవార్డు లభించింది. శుక్రవారం నాడు రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ విద్యాసంస్థగా రావూస్ కళాశాలకు అవార్డు ప్రధాన ఉత్సవం జరిగింది.. ఈ అవార్డును ఉప్పల శ్రీనివాస్(జాతీయ అధ్యక్షులు) చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. రవీంద్రభారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ రాష్ట్రస్థాయి ఉత్తమ విద్యాసంస్థ అవార్డును కళాశాల ప్రతినిధులు అందుకున్నారు. విద్యారంగంలో, ముఖ్యంగా జూనియర్ ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థులకు అత్యుత్తమ బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందినందుకు రావూస్ కళాశాలకు ఈ పురస్కారం దక్కింది. ఈ అవార్డు రావడంపై కళాశాల యాజమాన్యం, బోధన సిబ్బంది, వనపర్తి వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావూస్ కళాశాల విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని యాజమాన్యం పేర్కొంది.ఈ అవార్డు పొందిన సందర్భంగా కళాశాల యాజమాన్య సభ్యులను రాష్ట్ర ఎక్సైజ్ ,సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ .రామ్ కుమార్ యాజమాన్య సభ్యులు ఏ .శ్రీనివాస్, కే. శ్రీనివాస్, అమరేందర్ ,రమేష్ పాల్గొన్నారు..

# మెట్‌పల్లి మున్సిపాలిటీలో కో - ఆప్షన్ సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వాహణ







మెట్ పల్లి ఏప్రిల్ 24 (నగర నిజం) జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ని మున్సిపాలిటీలో కో - ఆప్షన్ సభ్యుల ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో గజం లక్ష్మి, పన్నాల మాధవరెడ్డి, షాదామానజ్ కో - ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. అయితే మరో అభ్యర్థికి తగిన మెజార్టీ రాకపోవడంతో ఆ స్థానానికి సంబంధించి ఎన్నిక రద్దు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు అభినందించారు. మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఎదగాలి బాలానగర్ సీఐ నర్సింహా రాజు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బాలానగర్ మండలంలోని బీసీ బాలురవసతి గృహంలో వెల్ఫేర్ ఆఫీసర్ కమల్ దాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు, సహాయ అభివృద్ధి అధికారి గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అధికారులుహాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా చట్టాలు, సామాజిక అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి సమాజాన్ని నిర్మించే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ముఖ్యంగా డ్రగ్స్ వంటి వ్యసనాల నుంచి దూరంగా ఉండాలని హెచ్చరించారు.అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కేవైసీ అప్‌డేట్ లేదా లక్కీ డ్రా పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళేశ్వరం అక్రమాలపై సిబిఐ విచారణకు జాప్యం ఎందుకు?: కాంగ్రెస్ ప్రశ్న



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నగర నిజం ప్రతినిధి):లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రశ్నించింది. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ ప్రెస్ నోట్ విడుదల చేశారు.తెలంగాణలో ప్రతిపక్షంగా మాట్లాడుతున్న బీజేపీ, కాళేశ్వరం అవినీతి అంశంపై మౌనం వహించడం వెనుక బీఆర్ఎస్‌తో రహస్య ఒప్పందం ఉన్నట్లు కనిపిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకే కేంద్రం సిబిఐ విచారణకు ముందుకు రావడం లేదని విమర్శించింది.దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా తదితరులపై ఈడీ, సిబిఐ, ఐటి దాడులు చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం, తెలంగాణలో మాత్రం భారీ కుంభకోణంపై చర్యలు తీసుకోకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొంది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం కాళేశ్వరం అక్రమాలపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా స్పందన లేకపోవడం ఆశ్చర్యకరమని కాంగ్రెస్ విమర్శించింది. విజిలెన్స్, కాగ్ నివేదికలు ఉన్నప్పటికీ కేంద్రం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు నష్టం, పనుల నాణ్యత లోపాలు వంటి అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ విచారణకు ఆదేశాలు ఇవ్వకపోవడం బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య సంబంధాలను బలపరుస్తోందని ఆరోపించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ



ఆర్కే పురం డివిజన్ ఏప్రిల్ 24 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వము చేసినటువంటి అవినీతి ఆరోపణలు నిరాధారమని హైకోర్టు క్లీన్ చీట్ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలు సరిగా నెరవేర్చలేదని ఆయన తెలిపారు.ప్రతి మీటింగ్ లోన రేవంత్ రెడ్డి మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం అని గొప్పలు చెప్పుకుంటున్నాడని ఎద్దేవ చేశారు. ఒకపక్క ఆర్టీసీ కార్మికులు సమ్మె చేయడంతో కొంతమంది డ్రైవర్లు, కండక్టర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను దేవుడులా చూస్తున్నారని అలాంటి మహనీయుని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా నిందలు వేయడం మానుకోవాలని ఆయన హితువు పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామాచారి కొండ్రు శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శేఖర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ మృతి బాధాకరం... కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: బీజేపీ



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నగర నిజం ప్రతినిధి):నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం ఘటన తీవ్రంగా కలచివేసిందని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు.హక్కుల సాధన కోసం పోరాడుతూ ఒక కార్మికుడిని కోల్పోవడం సమాజానికి తీరని లోటని ఆయన అన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమవుతోందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందన ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కుటుంబ బాధ్యతలను ప్రభుత్వం పూర్తిగా స్వీకరించాలని కోరారు.ఇక బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమార్ కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల సాధన కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని నల్ల జై శంకర్ గౌడ్ స్పష్టం చేశారు.

# వివేకానంద నగర్‌లో బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో బండి రమేష్





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నగర నిజం ప్రతినిధి):కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్‌లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ భవాని శివ శంకర స్వామి వారి దేవాలయంలో ద్వితీయ పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ వేడుకలకు దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండిరమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బండిరమేష్ మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను, సంస్కృతి పరిరక్షణను పెంపొందిస్తాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.బ్రహ్మోత్సవాల్లో మహిళలు, భక్తులు భారీగా పాల్గొని భక్తి భావంతో సేవలు సమర్పించారు. ఈ నెల 26న బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, తూము వేణు, దినేష్ కుమార్, గంధం రాజు, మస్తాన్ రెడ్డి, రంగా మోహన్, కనకయ్య, బాలరాజు, కృష్ణమూర్తి, గోపాల్ రెడ్డి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో చలివేంద్రం, ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నగర నిజం ప్రతినిధి):సమాజ సేవ పట్ల అంకితభావంతో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో చలివేంద్రం కార్యక్రమాన్ని ఈ నెల 25న ప్రారంభించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఈసారి మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మియాపూర్‌లోని శ్రీ హేమ దుర్గా మాత దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసే చలివేంద్రం ద్వారా ప్రజలకు ఉచితంగా త్రాగునీరు, చల్లని మజ్జిగను అందించనున్నారు.ఇదే సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత మెడికల్ క్యాంప్ కూడా నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ క్యాంప్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు వివిధ విభాగాల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేయనున్నారు.చలివేంద్రం కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సేవలను వినియోగించుకోవాలని, తమ ఆశీస్సులతో ప్రోత్సహించాలని యలమంచి ఉదయ్ కిరణ్ కోరారు.

# పర్యావరణ హిత రీసైక్లింగ్ ప్లాస్టిక్ నూతన బస్ షెల్టర్ నిర్మాణం జూబ్లీహిల్స్ లాయన్స్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షురాలు రామసుందరి



మొయినాబాద్, ఏప్రిల్ 24 (నగర నిజం): పర్యావరణ హిత రీసైకిల్ ప్లాస్టిక్ బసెషెల్టర్ నిర్మాణానికి ప్రజలకు ఉపయోగపడేలా నిర్మిస్తున్నామని జూబ్లీహిల్స్ లాయన్స్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షురాలు రామసుందరి, అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ లు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో కేజీరెడ్డి ఇంజనీరింగ్ ఆఫ్ టెక్నాలజీ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ సోషల్ ట్రాన్స్ ఫార్మేషన్తో గ్రామ పంచాయతీ అభ్యర్థన మేరకు నక్కలపల్లి గ్రామంలో సర్యావరణ హిత రీసైక్లింగ్ ప్లాస్టిక్ బసెల్టర్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని జూబ్లీహిల్స్ లాయన్స్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షురాలు రామసుందరి, అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్. శ్రీనివాసరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్లు అన్నారు. వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్ నిర్వహించబడి సేకరించిన ప్లాస్టిక్ను రీసైకిల్ చేసి బనొల్టర్ నిర్మాణానికి ఉపయోగిస్తున్నట్లు సూచించారు. నిర్మించే బనొల్టర్ సుమారు 500 సంవత్సరాల వరకు నిలకడగా ఉండగలిగేలా అదే విధంగా 240 సెంటిమీటర్ల ఉష్ణోగ్రతను తట్టుకునేలా నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నూతన టెకాలజీ తెలంగాణ రాష్ట్రంలోనే కేవలం చర్లపల్లి జైలులో ఈ బసెల్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ నమూనా ప్రకారమే కేజీరెడ్డి కళాశాల, లాయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం నక్కలపల్లిలో నిర్మించేందుకు శ్రీకారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు దీని ఖర్చు రెండున్నర లక్షల వరకు వస్తుందని నాణ్యతతో కూడిన బస్సెల్టర్ నిర్మించనున్నట్లు తెలిపారు. వ్యర్థాలను వినియోగదాయక వనరులుగా మారుస్తు పర్యావరణ పరిరక్షణలో సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ నిబద్ధతను స్పష్టం నిరూపించేందుకు కృషి చేస్తున్నానున్నారు. ఈ ప్రాజెక్టుకు లాయన్స్ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారితో పాటు కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల టెక్నాలజీ ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయన్స్ క్లబ్ అధ్యక్షురాలు రామసుందరితో పాటు పద్మావతి, కె.నాగేశ్వరి, కె.కరుణ, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్రెడ్డి, సాయిసత్యనారాయణరెడ్డి, విజ్ఞాన్ కళాశాల చైర్మన్ సతీష్, డాక్టర్ పి. సంయుక్త, బి.లింగం, గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉపసర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్, జీవన్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌరీ రవి, శ్రీకాంత్, భానుకుమార్, నవీన్, రమేష్, బింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు






మెదక్, 24 ఏప్రిల్ (నగర నిజం) : మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమకు నచ్చిన రంగాలలో నైపుణ్యాలను మెరుగుపరచుకుంటే ఉద్యోగ అవకాశాలు సులభంగా సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణి హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించారు. ఎస్సీ సంక్షేమ అధికారి డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు సాంకేతిక నైపుణ్యాలు, వ్యాపార నైపుణ్యాలలో ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువత కంప్యూటర్ కోర్సుల్లో ప్రావీణ్యం సాధించి పోటీ ప్రపంచంలో ముందంజలో నిలవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని వినియోగించుకుని మంచి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.అంతకుముందు ఐటీసీ సంస్థకు చెందిన ప్లాంట్ మేనేజర్ ఆనంద్, టెక్నీషియన్ శివయ్య నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగాలు పొందే విధానాన్ని వివరించారు. సంస్థలో 50 ఉద్యోగాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. యువత నుంచి అర్హత పత్రాలు స్వీకరించారు.కార్యక్రమంలో సంక్షేమ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో

### ఎస్సీ యువత కోసం ఉద్యోగ ఉపాధి పై అవగాహనా సదస్సులో విద్యార్థులతో మాట్లాడుతున్న

## వనపర్తి ఈడీ ఎస్ సీ కార్పొరేషన్, ఎం.డి సిరాజుద్దీన్ అహ్మద్



వనపర్తి జిల్లా: ఏప్రిల్, 24 : (నగరనిజం) (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) : 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చదువుకున్న ఎస్ సీ యువతి యువకుల కోసం ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి శుక్రవారం నాడు అవగాహన సదస్సు వనపర్తి జిల్లా ఎస్ సీ బాలుర వసతి గృహం జంగిడి పురం వనపర్తి లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ సీ కార్పొరేషన్,ఈ డి . డీ. సీరజుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ ఏస్సి యువత కు ప్రభుత్వం తరుపున మంచి అవకాశాలు ఉన్నాయి. ఉద్యోగ అవకాశాలు – జాబ్ మేళాలు: రాష్ట్రవ్యాప్తంగా వనపర్తి జిల్లా లో జాబ్ మేళాలు నిర్వహించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం నైపుణ్యాభివృద్ధి (సిల్క్ డెవలప్మెంట్) కార్యక్రమాలు చేపట్టడంజరుగుతుంది అని అయన అన్నారువిద్య మౌలిక సదుపాయాలు: చదువుకున్న యువత కోసం ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడం, కొత్త 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' ఏర్పాటు, మరియు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అని అన్నారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తోపాటు , ఎస్సీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ గంధం రమేష్ , హాస్టల్ వార్డెన్ బాలునాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ 1500 మందికి ఉపాధి అవకాశాలు















రాయికల్ ఏప్రిల్ 24 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్, టూ వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ అందిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 2100 మంది యువతీ యువకులకు శిక్షణ అందించగా, అందులో 1500 మంది ఉపాధి అవకాశాలు పొందినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి దగ్గరే వైద్య సేవలు అందించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా కుటుంబ విలువలను కాపాడాలని సూచించారు. దేశ యువతను తప్పుదోవ పట్టించే కుట్రలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా వ్యవస్థ 'ఈగల్'ను ఏర్పాటు చేసిందన్నారు. జగన్నాథ్‌పూర్--బోర్నపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణానికి నిధుల కేటాయింపులో సహకరించాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావును ఎమ్మెల్యే కోరారు. శిక్షణా కేంద్రంలో గతంలో నీటి సమస్య పరిష్కారానికి బోర్ ఏర్పాటు చేశామని, హాస్టల్ వసతికి రూ.30 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధుల ద్వారా ప్రహరీ నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు కావడం సంతోషకరమన్నారు. అనంతరం వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ యువకులకు చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, భారతదేశ యువత టెక్నీషియన్‌గా ప్రారంభించి సైంటిస్ట్‌గా ఎదగగల సామర్థ్యం కలిగి ఉందన్నారు. స్వయం ఉపాధి కోర్సుల ద్వారా యువత శ్రమశక్తిని వెలికితీయడం దేశాభివృద్ధికి దోహదమని పేర్కొన్నారు. గొప్ప చదువులు చదివి ఉద్యోగం లేక నిరాశ చెందడం కంటే, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి సాధించాలని సూచించారు. ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. స్వామి వివేకానంద ఆలోచనలను ప్రస్తావిస్తూ, సేవా భావంతో పని చేయడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్‌చార్జి ఏ.ఎం రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఆర్గనైజర్లు రఘుపతి, విజయ, శ్రీకాంత్, శ్యామల, దొరసాని, జీఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి, కృష్ణవేణి, వనిత తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయలు పోసి కొన్న పొజిషన్ లేదు

### సంబంధిత రెవెన్యూ అధికారులు నిజానిజాలు వెలికి తీయాలి

### రెవెన్యూ అధికారులను కోరుతున్న బాధితుడు వట్టెల మల్లేష్




మహేశ్వరం ఎప్రిల్ 24, (నగరనిజం) :మన్ సాన్ పల్లి గ్రామంలో భూ వివాదం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. మహేశ్వరం మండలం మన్ సాన్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 85, 86, 35, 36లో ఉన్న భూములపై భారీ స్థాయిలో లావాదేవీలు జరగడంతో తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**2005లో అగ్రిమెంట్, 13 ఎకరాల కొనుగోలు**

మన్ సాన్ పల్లీ గ్రామానికి చెందిన వట్టేలా మల్లేష్, 2005 సంవత్సరంలో దద్వయి అంజప్ప, దద్వయి మల్లప్పల నుంచి 13 ఎకరాల భూమిని కోటి రూపాయలకు అగ్రిమెంట్ చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఆ భూమి అప్పటికే ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉండడంతో, అప్పటి నుంచి ఇప్పటి వరకు పొజిషన్ ఇవ్వకుండా వాయిదా వేస్తూ వస్తున్నారని ఆరోపించారు.

**కోట్ల రూపాయల లావాదేవీలు అయినా పొజిషన్ లేదు**

అగ్రిమెంట్ అనంతరం పలుమార్లు డబ్బులు చెల్లించినట్లు మల్లేష్ తెలిపారు. ఒకసారి 86 లక్షలు, 2021లో మరోసారి 7 కోట్ల 20 లక్షలు చెల్లించినప్పటికీ ఇప్పటికీ వరకు భూమి పొజిషన్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం లావాదేవీలు భారీ స్థాయిలో జరిగినప్పటికీ, పట్టాదారు మాట తప్పాడని ఆరోపించారు.

**ఇతర వ్యక్తులకు కూడా ఏజీపీఏ మరింత గందరగోళం**

ఇదే సర్వే నంబర్లలో మధుసూదన్ రెడ్డి, రాజా సక్సేనా అనే వ్యక్తులు దాదాపు 100 ఎకరాల భూమిని ఏజీపీఏ ద్వారా తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో స్థానిక రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అర్ధరాత్రి ఘటన ప్రీకాస్ట్ తొలగింపు**

ఈ భూమికి సంబంధించిన వివాదం మరింత తీవ్రతరమైంది. సుధాకర్ తన అనుచరులు అంత కలిసి అర్ధరాత్రి 2 గంటల సమయంలో పొలం చుట్టూ వేసిన ప్రీకాస్ట్ నిర్మాణాలను తొలగించి నేల మట్టం చేశారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**రెవెన్యూ చట్టాల ఉల్లంఘనపై ఆరోపణలు**

ఈ వ్యవహారంలో తెలంగాణ రెవెన్యూ చట్టాలు, ముఖ్యంగా భూమి రిజిస్ట్రేషన్, ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ ఉల్లంఘన జరిగి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉన్న భూములపై లావాదేవీలు జరగడం చట్ట విరుద్ధమని, దీనిపై పూర్తి స్థాయి విచారణ అవసరమని సూచిస్తున్నారు.

**అధికారులకు వినతి న్యాయం చేయాలని విజ్ఞప్తి**

తాను కొనుగోలు చేసిన 13 ఎకరాల భూమికి తక్షణం పొజిషన్ కల్పించాలని, మోసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మన్ సాన్ పల్లీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టేలా మల్లేష్ రెవెన్యూ అధికారులను, పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధితుడికి న్యాయం చేయాలని, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని స్థానికులు కూడా పోలీస్ అధికారులను రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.

**రైతుల్లో ఆందోళన భూ రక్షణపై సందేహాలు**

ఈ ఘటనతో గ్రామంలోని రైతుల్లో భూముల భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూములపై స్పష్టమైన హక్కులు, రికార్డుల





పరిరక్షణపై ప్రభుత్వం దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

మహేశ్వరం మండలంలోని ఈ భూ వివాదం, కోట్ల రూపాయల లావాదేవీలు, చట్టాల ఉల్లంఘనలు కలగలిపి పెద్ద ఎత్తున చర్చకు దారి తీస్తోంది. సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని నిజానిజాలు వెలికితీయాలని, బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# వనపర్తి భరోసా కేంద్రానికి లీగల్ అడ్వైజర్‌గా సత్యశ్రీ నియామకం

### బాధితులకు న్యాయం అందించే ప్రక్రియలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు

### డిసిఆర్బి డి.ఎస్.పి బాలాజీ నాయక్





వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్–24: (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)వనపర్తి జిల్లా భరోసా కేంద్రం లీగల్ అడ్వైజర్‌గా నూతనంగా నియమితులైన సత్యశ్రీ శుక్రవారం నాడు జిల్లా పోలీసుకార్యాలయంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. డిఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసిన లీగల్ అడ్వైజర్‌గా సత్యశ్రీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధితులకు న్యాయం, మార్గదర్శకం అందించడంలో కృషి చేయాలని మహిళలు, పిల్లలు మరియు బాధిత వర్గాల రక్షణకు భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని. పోలీసుశాఖతో సమన్వయంతో పనిచేస్తూ, బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందించే దిశగా కట్టుబడి ఉంటూ బాధితులకు న్యాయం అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని. పోలీసుశాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
25 శనివారం,ఏప్రిల్,2026

# తూప్రాన్ నర్సాపూర్ చౌరస్తాలో భారీ గుంత

**ఫౌంటెన్ పక్కన ప్రమాదకర పరిస్థితి**
**వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**
**వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**



మెదక్ బ్యూరో : నగర నిజం: మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ఫౌంటెన్ పక్కన భారీ గుంత ఏర్పడింది. ఈ గుంత కారణంగా రోజూ రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ గుంత కనిపించక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వాహనదారులు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను వెంటనే పూడ్చాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మల్లాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



మల్లాపూర్ ఏప్రిల్ 24 (నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీలో పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదాను కల్పిస్తూ 1993లో అమల్లోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 సంవత్సరంలో భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. 2010లో మొదటిసారిగా జరుపుకున్న ఈ దినోత్సవం ప్రజాస్వామ్య వికేంద్రీకరణను మరియు క్షేత్రస్థాయి సాధికారతను ప్రతిఫలిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఉప సర్పంచ్ సోము రెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కొంపల్లి రాకేష్, భూక్య శేఖర్, అల్లెలత, ఏనుగు లక్ష్మీ -వెంకట్ రెడ్డి, అరికుప్పల చిన్న రాజం, ఏనుగంటి నరేష్, ముత్యాల గంగా రాజము, జ్ఞానేశ్వరి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలి



జగిత్యాల్ ఏప్రిల్ 24(నగర నిజం) అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీవో అనుసరించి నియమ నిబంధనలు పాటించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుల సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సమస్యలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా బాధ్యత ఎంతో ముఖ్యమని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీనివాస్‌రావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు ఆత్మబలిదానాలకు పాల్పడవద్దు బొడ్డుపల్లి ఉమా కృష్ణ



వలిగొండ ఏప్రిల్ 24( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన లింగరాజుపల్లి మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ, తెలంగాణ వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఆత్మబలిదానాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. సమ్మె నేపథ్యంలో కార్మికులు తీవ్ర ఆందోళనకు లోనై ఆత్మహత్య ప్రయత్నాలకు దిగడం అత్యంత బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అమరుల త్యాగాలతో సాధించిన రాష్ట్రం, ఇలాంటి విషాద ఘటనల కోసం కాదని పేర్కొన్నారు. కార్మిక సోదరులారా, మీరు తెలంగాణ బిడ్డలని, మీలో ఎవరికైనా ఇలాంటి అపశృతి జరిగితే సమాజం మొత్తం కలత చెందుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ధైర్యంగా పోరాడాలని, కానీ ఆత్మబలిదానాల దారిలో వెళ్లవద్దని కోరారు. నర్సంపేటకు చెందిన శంకర్ గౌడ్ ఆత్మబలిదానం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఆర్టీసీ కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

# 2027 జనగణనకు సిద్ధం... వలిగొండలో స్వయంగణనపై విస్తృత అవగాహన సమావేశం








వలిగొండ, ఏప్రిల్ 24:( నగర నిజం ) 2027 జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు భాగంగా స్వయంగణనపై విస్తృత అవగాహన కల్పించేందుకు వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జి. జలేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 జనగణనలో స్వయంగణన విధానం అత్యంత కీలకమని, ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం ద్వారా ఖచ్చితమైన గణాంకాలు సేకరించవచ్చని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. మండల తహసీల్దార్ శ్రీ దశరథ నాయక్ మాట్లాడుతూ, జనగణన ద్వారా సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు మూలాధారమని, ప్రతి కుటుంబం తమ వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. మండల పంచాయతీ అధికారి శ్రీమతి వై. ప్రేమలత మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో ప్రజలకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని, అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వయంగణన విధానం పై వివరణాత్మక చర్చ జరిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# కొత్తపేట రాధా మానసిక వికలాంగుల సంస్థలో దివ్యాంగులకు త్రిచక్ర స్కూటీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మధుయాష్కి గౌడ్






ఎల్బీనగర్, ఏప్రిల్ 24 (నగర నిజం): దివ్యాంగుల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని అన్నారు. కొత్తపేటలోని రాధా మానసిక వికలాంగుల సంస్థలో వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన త్రిచక్ర స్కూటీల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులకు త్రిచక్ర స్కూటీలు పంపిణీ చేయడంతో పాటు హెల్మెట్లు కూడా అందించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి మొబైల్ ఫోన్లు అందజేయడం జరిగింది. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ, దివ్యాంగుల ఆత్మనిర్భరత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. మైనారిటీలకు కుట్టు యంత్రాలు, ఈ-స్కూటర్ల పంపిణీ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా దివ్యాంగుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల పోరాటానికి బూర నర్సయ్య గౌడ్ మద్దతు

**శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.1 కోటి సాయం, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్**



హయత్‌నగర్, ఏప్రిల్ 24 (నగర నిజం): రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ఆర్టీసీ బస్ డిపో వద్ద కార్మికులకు మద్దతుగా నిర్వహించిన సంఘీభావ కార్యక్రమంలో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని వారి సమస్యలపై గళమెత్తారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పోరాటం కీలకమైందని, వారి త్యాగాలను ఎవరూ మరిచిపోలేరని పేర్కొన్నారు. కార్మికుల ఆవేదనను పట్టించుకోకపోతే ప్రభుత్వానికి తగిన ఫలితాలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న రెండు పిఆర్ సి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రాబోయే పి ఆర్ సి లో టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులను చేర్చాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వసతులు కల్పించాలని కోరారు. ఇక ఆర్టీసీ అభివృద్ధి కోసం బస్సులను ఆధునీకరించి, కొత్త సర్వీసులను ప్రారంభించాలని, యూనియన్ పునరుద్ధరణకు అనుమతి ఇవ్వాలని కూడా ఆయన సూచించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని, వెంటనే పరిష్కారం చూపకపోతే ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు. కార్మికుల హక్కుల సాధన కోసం బీజేపీ ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో మినిమూ స్టోర్ ఘనంగా ప్రారంభోత్సవం

**పిల్లల అవసరాలకు అన్నీ ఒకేచోట ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**





ఎల్బీనగర్, ఏప్రిల్ 24(నగర నిజం) బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ వైదేహి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మినిమూ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎల్బీ.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి హాజరై నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాంతంలో ఇలాంటి ఆధునిక వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం అభివృద్ధికి సంకేతమని అన్నారు. ముఖ్యంగా పిల్లలకు సంబంధించిన అన్ని రకాల వస్తువులు ఒకేచోట లభించడం తల్లిదండ్రులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. స్టోర్ నిర్వాహకులు మాట్లాడుతూ.. మినిమూ స్టోర్‌లో టాయ్స్, గిఫ్ట్స్, స్టేషనరీ, స్కూల్ అవసరాల కోసం అవసరమైన అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరల్లో అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. కొత్తగా ప్రారంభమైన ఈ స్టోర్ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా నిలవనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్ రెడ్డి, బి.ఎన్ రెడ్డి నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చింతల రవి కుమార్, మహమ్మద్ అబ్దుల్ నయీం, బందు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని భూములు పిచ్‌లుగా...

## అధికారుల మౌనం వెనుక రహస్యం!

**'నాలా' నిబంధనలు పక్కనపెట్టి సాగుభూముల మార్పిడి**

**అనుమతులు లేకుండానే క్రికెట్ గ్రౌండ్ల నిర్మాణం**

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు**

**ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయం నష్టం**

మేడ్చల్, ఏప్రిల్ 24 (నగరం నిజం): ఎల్లంపేట పురపాలక పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో సాగుభూములను క్రికెట్ గ్రౌండ్లుగా మార్పిడి చేస్తున్న వ్యవహారం వివాదాస్పదంగా మారింది. 'నాలా' నిబంధనల ప్రకారం భూమి వినియోగాన్ని మార్చాలంటే కన్వర్షన్ సర్టిఫికేట్ తీసుకోవడం తప్పనిసరి అయినప్పటికీ, ఇక్కడ అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అక్రమ నిర్మాణాల జోరు:**

ఎకరాల కొద్దీ భూములను చదును చేసి, ఇనుప ఫెన్సింగ్‌లతో చుట్టి, ఆధునిక క్రికెట్ పిచ్‌లను సిద్ధం చేస్తూ వాణిజ్య కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్మాణాలకు సంబంధించి విద్యుత్ కనెక్షన్లు, బోర్లు కూడా వినియోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం?:**

ఇంత పెద్ద స్థాయిలో పనులు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఉన్న అధికారులకు ఈ విషయాలు తెలియకుండా ఉండటం అసంభవమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**వార్డు ఆఫీసర్ జోక్యం:**

ఇటీవల ఈ వ్యవహారంపై గ్రామ వార్డు





ఆఫీసర్ రమణారెడ్డి స్పందించి, ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న పనులను అడ్డుకున్నట్లు సమాచారం. అన్ని విధాల అనుమతులు తీసుకున్న తర్వాతే పనులు ప్రారంభించాలని ఆయన నిర్వాహకులకు స్పష్టం చేసినట్లు వెల్లడైంది.

**ప్రభుత్వ భూములపై ఆరోపణలు:**

అయితే గ్రామంలో జరుగుతున్న ఈ నిర్మాణాల నేపథ్యంలో కొంతమంది నిర్వాహకులు ప్రభుత్వ స్థలాలను సైతం కబ్జా చేసినట్లుగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్లు, భూహద్దులపై సందేహాలు వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ఆదాయానికి భారీ నష్టం:**

ఈ అక్రమాల కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన 'నాలా' కన్వర్షన్ ఫీజులు భారీగా నష్టపోతున్నాయి. ఒక్కో ఎకరానికి వేలల్లో వసూలయ్యే రుసుములు చెల్లించకుండా కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

**రెవెన్యూ అధికారుల స్పందన అవసరం:**

ఇట్టి పరిస్థితుల్లో సంబంధిత రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి, శ్రీరంగవరం గ్రామంలో జరుగుతున్న నిర్మాణాలపై క్షుణ్ణంగా పరిశీలన జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వానికి కలిగిన నష్టాన్ని పూడ్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్ - విచారణ అవసరం:**

ఈ పరిస్థితుల్లో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, శ్రీరంగవరం గ్రామంలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, అక్రమాలు నిరూపితమైతే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# మృతుడి కుటుంబానికి సర్పంచ్ హరి సింగ్ నాయక్ ఆర్థిక సాయం

కోయిలకొండ, ఏప్రిల్ 24 నగరనిజం : మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండల పరిధిలోని ఉబ్బడి తండా గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కె. హన్మంతు నాయక్ (తండ్రి రాములు) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న (ఏప్రిల్ 23న) మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శ్రీ హరి సింగ్ నాయక్ గారు వెంటనే స్పందించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్య పికాభాయ్ గారికి అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీగ్రాజ సభ్యులు బాల్ సింగ్ నాయక్, ఎల్లారెడ్డిపల్లి ఉపసర్పంచ్ మల్లయ్య యాదవ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని హన్మంతు నాయక్ మృతికి సంతాపం ప్రకటించారు.



# వందకు పైగా అవార్డులు సొంతం చేసుకున్న ప్రముఖ చిత్రకారుడు

## చిప్పకుర్తి శ్రీనివాస్

నగర నిజం, సికింద్రాబాద్, ఏప్రిల్ 24: మంచిర్యాల జిల్లా కు చెందిన ప్రముఖ చిత్రకారుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, చిత్రకళా ఉపాధ్యాయులు ఐన చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఇప్పటి వరకు వందకు పైగా అవార్డు లు తన సొంతం చేసుకున్నారు... తను చిత్రకళలో చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ స్థాయి వివిధ సంస్థల నుండి చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఈ అవార్డులు అందించారు. ఈ సంవత్సరము లో జనవరి నుండి ఇప్పటికి ఏడు అవార్డు లు అందుకున్నారు. డా. భీంరావ్ అంబేద్కర్ జాతీయ స్థాయి అవార్డు, చత్రపతి శివాజీ మహారాజు అవార్డు, డా. బీ. ఆర్. అంబేద్కర్ అవార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు, ఇండియా ఇన్స్పిరేషన్ అవార్డు, యూనివర్సల్ అక్రివిమేంట్ అవార్డు, వరల్డ్ ఎక్సలేన్సి బుక్ ఆఫ్ రికార్డు లు, అవార్డు లు డిల్లీ, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఈ అవార్డు లు అందుకున్నారు. ప్రముఖ చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు లు రావడం చాలా సంతోషమని, చిత్రకళకు మరింత మంచి గుర్తింపు తెస్తామని, చిత్రకళా లో ఇంకా ఎన్నో సేవలు చేస్తానని జాతీయ స్థాయి చిత్రకళా సంస్థ లకు కృతజ్ఞతలు తెలిపారు... రాష్ట్రంలోని వివిధ చిత్రకారులు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కు చెందిన ప్రముఖ చిత్రకారుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, చిత్రకళా ఉపాధ్యాయులు ఐన చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఇప్పటి వరకు వందకు పైగా అవార్డు లు తన సొంతం చేసుకున్నారు... తను చిత్రకళలో చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ స్థాయి వివిధ సంస్థల నుండి చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఈ అవార్డులు అందించారు. ఈ సంవత్సరము లో జనవరి నుండి ఇప్పటికి ఏడు అవార్డు లు అందుకున్నారు. డా. భీంరావ్ అంబేద్కర్ జాతీయ స్థాయి అవార్డు, చత్రపతి శివాజీ మహారాజు అవార్డు, డా. బీ. ఆర్. అంబేద్కర్ అవార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు, ఇండియా ఇన్స్పిరేషన్ అవార్డు, యూనివర్సల్ అక్రివిమేంట్ అవార్డు, వరల్డ్ ఎక్సలేన్సి బుక్ ఆఫ్ రికార్డు లు,




అవార్డు లు డిల్లీ, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఈ అవార్డు లు అందుకున్నారు. ప్రముఖ చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు లు రావడం చాలా సంతోషమని, చిత్రకళకు మరింత మంచి గుర్తింపు తెస్తామని, చిత్రకళా లో ఇంకా ఎన్నో సేవలు చేస్తానని జాతీయ స్థాయి చిత్రకళా సంస్థ లకు కృతజ్ఞతలు తెలిపారు... రాష్ట్రంలోని వివిధ చిత్రకారులు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.

# ఊరు మెచ్చిన సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ

**గ్రామంలో హాస్పిటల్ నిర్మించుటకు అమ్మ నాన్న జ్ఞాపకార్థం భూదానం చేసిన సర్పంచ్..**

**ఊరి దేవాలయాల అభివృద్ధికై తన గౌరవ వేతనం రాసిచ్చిన సర్పంచ్..**

**ఎంపీ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సిసి రోడ్డుల నిర్మాణం**

**గ్రామపంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ మోరీల నిర్మాణం.**

**గ్రామ అభివృద్ధికి తన జీవితం అంకితం అంటున్న సర్పంచ్ రామకృష్ణ**

**గ్రామంలో పేదవారు మరణిస్తే10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నా సర్పంచ్ రామకృష్ణ**

మహమ్మదాబాద్ ఏప్రిల్ 24 (నగరనిజం):జనం మెచ్చిన వ్యక్తి ఒక సాధారణ పల్లెటూరి కుర్రాడు. నేడు ఆ గ్రామానికి గ్రామ సర్పంచ్. ఆపద అంటూ ఎవరొచ్చినా నేనున్నానంటూ గ్రామ ప్రజలకు భరోసానిస్తున్న వ్యక్తి. కుమ్మరి రామకృష్ణ. గ్రామాభివృద్ధే తన జీవిత లక్ష్యం అంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కుమ్మరి రామకృష్ణ కు ఊరి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. వివరాల్లోకి వెళితే మహమ్మదాబాద్ మండల పరిధిలోని వెంకట్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రామకృష్ణ. గత ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిచి గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్నాడు అంటున్న గ్రామస్తులు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మండల కేంద్రానికి అడవి ప్రాంతంలో మా గ్రామం కలదు. మా గ్రామంలో కొన్ని సంవత్సరాల నుంచి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంకి భవనం లేక అనేక ఇబ్బందులతో గ్రామపంచాయతీ భవనంలో నే కొనసాగుతుంది. నేడు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంకి ఒక భవనం ఉండాలంటూ భూమి కొని తన అమ్మ నాన్న జ్ఞాపకార్థం 200 గజాల (8లక్షల రూపాయల విలువగల)భూమి దానం చేసిన గొప్ప వ్యక్తి కుమ్మరి రామకృష్ణ అని అతన్ని కొనియాడారు. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం(ఎంపీ నిధులు)ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 10 లక్షల



ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మించడానికి భూదానం చేసిన సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ

రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణం చేశారు. కంపు కొడుతూ రోడ్డుపైన పారుతున్న మురుగునీరు కనపడకూడదని 15 లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ మోరీలు నిర్మించారు. 10 లక్షల రూపాయలతో మహిళా సంఘాల సభ్యుల కోసం కొలింపల్లి లో భవన నిర్మాణాన్ని కూడా నిర్మిస్తున్నారని అన్నారు. త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో నూతనంగా రెండు బోర్లు వేయించారు. మట్టిలో కూరుకుపోయి ఉన్న బోర్లని రీ ప్రెస్ చేయించి ప్రజలకు నీటి వసతి కల్పించారు. గ్రామానికి వచ్చే రోడ్డు మధ్యలో గుంతలు గుంతలు గా ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డుని మట్టి వేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఊరిలో ఉన్న దేవాలయ అలా అభివృద్ధికి ధూప దీప నైవేద్యాలు కల్పించాలని సర్పంచిగా తనకు ఇచ్చే గౌరవ వేతనాన్ని దేవాలయాలకు ఇస్తానని రాసిచ్చిన గొప్ప మహానుభావుడు కుమ్మరి రామకృష్ణ. ఇటువంటి వ్యక్తి మా గ్రామంలో ఉన్నందుకు మేమందరం సంతోషపడుతున్నామని ది గ్రేట్ లీడర్. సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ అంటూ ప్రజలు మెచ్చుకున్నారు తన జీవితాంతం గ్రామ ప్రజలకు గ్రామానికి సేవ చేస్తానని సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ ప్రజలకు మాటిచ్చారు.



సిసి రోడ్ అండర్ గ్రౌండ్ మోరీలు వేయిస్తున్న సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ

# నాగోల్ బండ్లగూడ దారిలో "కెప్టెన్ కున్‌ఫా" ఘన ప్రారంభం





నాగోల్, 24 ఏప్రిల్ (నగర నిజం) : నాగోల్ బండ్లగూడ దారిలో తాజా టిఫిన్ ఎదురుగా "కెప్టెన్ కునపా" సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సినీ నటి డాక్టర్ చమింద వర్మ, అనంతుల రాజిరెడ్డి, చింతల రవికుమార్ గుప్తా, తూర్పాటి చిరంజీవి, తోట మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ స్థానిక ప్రాంతంలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు. ఇలాంటి వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పిజ్జా, ప్రత్యేక కుల్ఫాస్, కాఫీ, మిల్క్ షేక్స్, తురికేష్ మిల్క్ షేక్, హెల్తీ సలాడ్స్, జ్యూసెస్ వంటి వివిధ రకాల వంటకాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

